అసూయా..నీ పేరేమి!

వంచిన తల ఎత్తకుండా, పరిపూర్ణమైన ఏకాగ్రతతో పని చేసుకుపోతోంది లలిత. సహోద్యోగులలో కొంతమంది లోకాభిరామాయణం వేసుకుంటుంటే మరికొంత మంది బ్యాంక్ పాలిటిక్స్ చర్చించుకుంటున్నారు.

లలితకి మాత్రం వీటిలో ఆసక్తి వుండదు. తనపనేమో తనేమో అంతే! ఓచర్స్ నుంచి లెడ్జర్ పేజీల్లోకి, లెడ్జర్ పేజీల నుంచి ఓచర్స్‌కి ఆమె కళ్లు చురుగ్గా కదులుతూ, అక్వేరియమ్‌లో ఈదే చేపపిల్లల్ని గుర్తు తెస్తున్నాయి.

పని చేస్తున్నట్లు నటిస్తూ, రెండు నిమిషాలకోసారి ఆమె వైపు పక్క చూపులు చూస్తున్నాడు ఆచారి. ఆ చూపుల్లో మోహం లేదు, కోరిక లేదు. అదొక రకమైన హేళన వుంది. చులకన భావం వుంది. కోపం, పగ, అసహ్యం మిళితమైన ఒక విచిత్రమైన భావన వుంది. అన్నిటినీమించి దేనికోసమో ఎదురుచూస్తున్నట్లున్నాయా చూపులు.

లలిత ముందున్న లెడ్జర్స్ అన్నిటిలోనూ పని అయిపోయింది. టైము చూసుకుంది. నాలుగు గంటలయింది. "కనీసం గంట టైముంది" అనుకుంటూ చకచక టేబిల్ క్లియర్ చేసింది. డ్రాయర్‌లోనుంచి అకౌంటెన్సీ టెక్స్టుబుక్ తీసింది. రెండు నిమిషాల్లో అందులో లీనమైపోయింది.

ఆచారి తన నిరీక్షణ పూర్తయినట్లు తల పంకించాడు. నెమ్మదిగా మేనేజరు రూమ్‌లోకి దారి తీశాడు. పది నిమిషాలయిన తరువాత బయటకొచ్చి తన సీట్లో కూర్చున్నాడు. వెంటనే మేనేజరు గదిలోంచి బజ్జర్ మోగింది.

"మేడమ్! మిమ్మల్ని మేనేజరు పిలుస్తున్నారు." ఫ్యూన్ మారుతి లలిత దగ్గరకొచ్చి చెప్పాడు.

"ప్లీజ్ టేక్ యువర్ సీట్" వినయంగా తన ముందు నిల్చున్న లలితకు కుర్చీ చూపించాడు మేనేజరు.

"మీరు బ్యాంక్‌లో కూర్చుని పుస్తకాలు చదువుతున్నట్లు తెలిసింది. మీ సీట్లో చాలా పని పెండింగ్‌లో వుందని కూడా విన్నాను. దిస్ ఈజ్ నాట్ నైస్ ఆన్ యువర్ పార్ట్."

వార్తాహరుడెవరో లలితకి తెలుసు. అందుకే ఎవరు చెప్పారు సర్ అని ప్రశ్నించలేదు. సూటిగా మెల్లిగా సమాధానం చెప్పింది. "నా సీట్‌లో పని ఏమాత్రం పెండింగ్ లేదు సర్! కస్టమర్లందరికీ స్టేట్‌మెంట్లు పంపించేశాం. బాలెన్సెస్ టాలీ అయిపోయాయి. ఈరోజు పని కూడా పూర్తయింది. నాకు గాసిప్‌లో పాల్గొనటం ఇష్టం వుండదు సర్! అందుకే ఖాళీ టైమ్‌ను బ్యాంక్ పరీక్షలకై వినియోగిస్తున్నాను సర్! నేను సైన్స్ గ్రాడ్యుయేట్‌ని. ఈ పరీక్షల వల్ల నాకు బ్యాంకింగ్ నాలెడ్జి పెరిగి పనిలో నేర్పు పెరుగుతుందనే వుద్దేశ్యంతో దొరికిన ప్రతిక్షణం చదువుకుంటున్నాను సర్."

మేనేజరుకి ఏమనాలో తోచలేదు. అంత మాత్రాన ఓటమి అంగీకరించటం ఇష్టంలేదు.

"మీరు ఆఫీసరై వుండి, క్లరికల్ స్టాఫ్‌కి ఒక చెడ్డ ఉదాహరణగా నిలవకూడదు. మిమ్మల్ని చూసి రేపట్నుంచి వాళ్లందరూ మేగజైన్స్, నవలలు చదవటం మొదలెడతారు."

"సర్ నేను మీకు చెప్పగలిగే దాన్నికాదు. కాని నవలలు చదవటాన్కి, బ్యాంకింగ్ లా అండ్ ప్రాక్టీస్ చదవటాన్కి చాలా తేడా లేదాసర్? నిజంగా నన్ను చూసి వాళ్లు కూడా ఈ సబ్జెక్ట్సు చదవటం మొదలెడితే బ్యాంక్‌లో ఫ్రాడ్స్ జరగటాన్కి అవకాశం చాలా తక్కువవదా సర్?"

రాజ్యలక్ష్మి కొలస్కర్

మేనేజరు లలిత మాటలు విన్పించుకోలేదు. "రేపట్నుంచి మీ సీటు మారుస్తున్నాను. స్టేట్‌మెంట్స్ సీటులో పనిచెయ్యండి."

లలిత ప్రాణం వుసూరుమంది. ఆ సీట్లో పని అవటం అంటూ వుండదు. ఇంక తను బ్యాంక్‌లో చదువుకోవటాన్కి వీలుండదు. నిరుత్సాహంగా బయటకి నడిచి తన సీట్లో కూలబడింది. టేబిల్‌పై తెరిచివున్న అకౌంట్స్ పుస్తకాన్ని కోపంగా మూసేసింది. ఇదంతా ఆ ఆచారి మూలంగానే. అసలు తన్ని చూసి ఎందుకలా ఏడ్చుకుంటాడు? తను బ్యాంక్‌లో జాయినయినప్పట్నుంచి ఇదే వరస. తన ప్రతి కదలికనీ భూతద్దంలోంచి పరిశీలించటం, సీనియర్ మోస్ట్ ఆఫీసర్ హోదాలో తనని సాధించడం, మేనేజరుకి చాడీలు చేరవేయటం! "మేడమ్ ఈరోజు అయిదు నిమిషాలు ముందు వెళ్లిపోయింది. మేడమ్ ఆఫీసవర్స్‌లో వుత్తరం వ్రాసింది" ఇలాంటివే! స్కూలు పిల్లల్లాగా ఇతను పితూరీలు చెప్పటం! ఆ మేనేజరొకడు. ఇతను చెప్పటం ఆలస్యం తనని క్యాబిన్‌లోకి పిలవటం, సంజాయిషీ అడగటం! బాధ్యతాయుతమైన పదవిలో వుండీ స్వంత ఆలోచన, అబ్జర్వేషన్ లేకుండా ఎలా వుంటారో! లలితకి తను చిన్నప్పుడు చదువుతున్న పంచతంత్రంలోని ఒక నీతి గుర్తొచ్చింది. "మూర్ఖుడైన రాజు కొలువులో పనిచేయుటకంటే వస్తులుండటం మంచిది" అలా అనుకుని మానెయ్యలేదు.

ఆచారి ఒక్కోసారి కస్టమర్సు ముందు అవమానకరంగా మాట్లాడుతాడు. తను మాటకి మాట సమాధానం చెప్తే అసహ్యంగా చేపల బజారులా తయారవుతుందని తనని తాను నిగ్రహించుకుంటుంది. ఇతని ప్రవర్తన ఇచ్చిన ధైర్యంతో కొంతమంది మగ క్లర్కులు కూడా పొగరుబోతుతనంగా మాట వినకుండా ప్రవరిస్తుంటారు. సామాన్యంగా లలిత సహనం కోల్పోదు. రెండు మూడు సార్లు మాత్రం అన్పించింది. "ఈ వెధవలమధ్య ఉద్యోగం చెయ్యకపోతేనేం" అని. అంతలోనే ఆమెలోని వివేకం మేల్కొనేది. కేవలం ఒక అనాగరికుడి మూలంగా తను ఉద్యోగం వదిలేసుకోవటమా? ఇంకోచోట మాత్రం ఇలాంటి వాళ్లు వుండరని నమ్మకమేమిటి? ఈ ప్రపంచాన్ని చెయ్యటాన్కి అన్ని రకాల మనుషులు కావాలి! తను మేనే

జిమెంట్ ట్రయినింగ్‌కి వెళ్లినప్పుడు ఏం చెప్పారు? "నువ్వు ప్రపంచాన్ని మార్చలేవు. నిన్ను నువ్వు మాత్రం మార్చుకోగలవు" అందుకే క్రమంగా తామరాకు మీద నీటిబొట్టులా ఉండటం అలవాటు చేసుకోసాగింది.

****

"మేడమ్! మేనేజరు పిలుస్తున్నారు" మారుతి లలిత దగ్గరకొచ్చి చెప్పాడు.

ఉద్యోగంలో చేరిన కొత్తలో ఈ విధంగా పిలుపు వచ్చినపుడు లలితకి బోల్డెంత భయం

అనూయా...నీ పేరేమి?

వేసేది. గుండెలు దడదడ లాడుతుంటే కాళ్లు చేతులు వణికేవి. ఆచారి పుణ్యమా అని అల వాటయిపోయిందిప్పుడు. యాంత్రికంగా లేచి కేబిన్‌లోకి నడిచింది.

మేనేజరు ముఖం ధుమధుమలాడుతోంది. ఇప్పుడో మరో క్షణంలోనో ఉరిమి పడబోయే పిడుగులా వుంది.

లలితకి కొద్దిగా భయమేసింది. ఏం చేసింది తను? తన ఇటీవలి ప్రవర్తనని పర్యావలోకనం చేసుకుంది. కరెక్ట్‌గా టైముకి వచ్చి వెళుతుంది. ఆఫీసులో పుస్తకాల మాట దేవుడెరుగు తనకి వచ్చిన వుత్తరాలు కూడా ఒకటికి రెండుసార్లు చదవటం లేదు. అయినా తిన బోతూ రుచులడగటమెందుకు? చెప్తాడుగా!

మేనేజరు లలితని కూర్చోమనలేదు. చేతిలోవున్న కాగితాలు విసురుగా టేబిల్ మీద పడేశాడు.

"ఇది మొన్న మీరు పంపించిన స్టేట్‌మెంట్స్. జోనల్ మేనేజరు ఘాటుగా వుత్తరం వ్రాసి తిప్పి పంపించాడు. అన్నీ అబ్సర్డ్ నంబర్స్. మీ నిర్లక్ష్యం పుణ్యమా అని నాకు అక్షింతలు పడ్తున్నాయి. ఇలా జరగటం ఇది మొదటిసారి కాదు. ఇంతకుముందు కూడా రెండు మూడు లెటర్స్ వచ్చాయి. స్టేట్‌మెంట్స్‌లో అన్నీ తప్పులుంటున్నాయి. ఒళ్లు దగ్గరుంచుకుని ప్రిపేర్ చెయ్యాలి. మీరు ఆఫీసరు. బాధ్యాతయుతంగా పని చెయ్యాలి. మీరు చేసిన పని

కూడా మరెవరో చెక్ చెయ్యాల్సి రావటం హాస్యాస్పదం ఇది మీకు లాస్ట్ వార్నింగ్ ఇంకోసారిలా జరిగితే మీకు మెమో ఇవ్వాల్సి ఉంటుంది" లలితకి మతిపోయింది సమాధానం చెప్పటాన్కి మాటలు దొరకలేదు కింకర్తవ్య *విమూఢురాలిలా మేనేజరు వైపు అర్థరహితమైన చూపులు చూస్తూ నిల్చుండిపోయింది

మేనేజరు అనీజిగా అటూ ఇటూ కదిలాడు కొంపతీసి ఏడవటం మొదలెట్టదు కదా! ఈ ఆడవాళ్లతో ఇదో గోల పని సరిగ్గా చేయరు ఏమైనా అంటే కళ్లవెంట కాలువలు కట్టించేస్తారు

"ప్లీజ్ గో అండ్ కరెక్ట్ దట్" గబగబ చెప్పేసి ఫైలులో తల దూర్చేశాడు

మెల్లగా ఆయన ముందున్న స్టేట్‌మెంట్ తీసుకుని బయటకొచ్చింది

మేనేజరు అరుపులు బయటకి విన్పించాయి కాబోలు అందరూ లలిత వంక ఆసక్తిగా కుతూహలంగా దొంగచూపులు చూడసాగారు లలిత అవేమీ గమనించే స్థితిలో లేదు

తను అంత ఘోరమైన తప్పులు ఎలా చేసింది? ఏ పనైనా ఎంతో శ్రద్ధతో నేర్చుకుని మరింత శ్రద్ధగా చేస్తుంది కదా!

"నీవు ఏ పని చేసినా అది కేవలం పాచి వూడ్వటమే అయినా, దాన్ని నీ కంటే మరెవ్వరూ బాగా చెయ్యలేని విధంగా చెయ్యాలి" అని ఎక్కడో చదివింది లలిత దాన్ని తన కోట్స్ పుస్తకంలో నోట్ చేసుకోవటమే కాక అనుక్షణం గుర్తుంచుకుని తన శాయశక్తులా అమలు చెయ్యటాన్కి ప్రయత్నిస్తుంది లలిత మొదటిసారి జోనల్ ఆఫీసు నుంచి ఆమె చేసిన స్టేట్‌మెంట్స్ గురించి లెటరు వచ్చినప్పుడు ఎంతో బాధ పడింది అప్పట్నుంచీ మరింత జాగ్రత్తగా చేస్తోంది అయినా పరే ఇలా జరిగిందేమిటి? తనకి అమ్నీశియా, సడెన్ బ్లాకవుట్ వంటివేమీ రావటం లేదు కదా! ఇలా అనుకోగానే లలితకి భయమేసింది "ఈరోజు సాయంత్రం డాక్టరు దగ్గరకెళ్లి ఒకసారి చెకప్ చేయించుకోవాలి" తీర్మానించుకుని స్టేట్‌మెంట్ ముందేసుకుంది ఫైలింగ్ కాబినెట్ నుంచి ఆ స్టేట్‌మెంట్‌కి సంబంధించిన ఫైలు తీసింది అందులో దాని ఆఫీసు కాపీ అంటే కార్బన్ కాపీ వుంది హెడ్డాఫీసు నుంచి తిరిగి వచ్చిన ఒరిజినల్, ఆఫీసు కాపీ పక్క పక్కన పెట్టి ఆలోచనల్ని పక్కకి నెట్టి వాటిని పరిశీలించటంలో మునిగిపోయింది పది నిమిషాలయ్యేసరికి అంతా అయోమయంగా అన్పించసాగింది పజిల్‌మెంట్‌తో కనుబొమలు ముడివడ్డాయి కళ్లు నులుముకుని చూసింది లేచి కూలర్ దగ్గరకెళ్లి కళ్లమీద చన్నీళ్లు చల్లుకుని వచ్చి మళ్లీ చూసింది తను చూస్తున్నది భ్రమకాదు నిజమే! ఒరిజినల్‌లోనూ ఆఫీసు కాపీలోను కొన్ని కొన్ని నంబర్లు వేరు వేరుగా వున్నాయి ఇంపాసిబుల్ తను కార్బన్‌పెట్టి స్టేట్‌మెంట్ చేసింది పంపేముందు ఏదీ కరెక్ట్ చేసినట్లు గుర్తులేదే! మరేమిటీ పజిల్? లలిత తీవ్రంగా ఆలోచించసాగింది

మెరుపు మెరిసినట్లు ఆమె బుర్రలో సొల్యూషన్ ఫ్లాష్ అయింది ఒరిజినల్‌ని మరింత దగ్గరగా పరిశీలించింది సందేహం లేదు అక్కడకూడా కొన్ని నంబర్లు జాగ్రత్తగా చెరిపి వాటిస్థానే అబ్సర్డ్ నెంబర్లు వేశారెవరో తనవల్ల పొరపాటు జరిగితే ఒకటి రెండు పర్సెంట్ జరగవచ్చు అంతేకాని ఒకదానికొకటి సంబంధం లేకుండా ఇలాంటి అంకెలు మతి చలించితేనే వెయ్యటం జరుగుతుంది

తీవ్రాలోచనలో పడింది లలిత ఎవరికి ఈ అవకాశం వుంది? తను స్టేట్‌మెంట్ చేసి మేనేజరు దగ్గరకి పంపిస్తుంది ఆయన సంతకం చేసి డిస్పాచ్ సెక్షన్‌కి పంపిస్తారు అక్కడ్నుంచే ఏం జరిగినా! డిస్పాచ్ క్లర్కుతో తనకి శత్రుత్వమేమీ లేదు డిస్పాచ్ ఎవరు చెక్ చేసేది? ఆచారి! సడెన్‌గా గుర్తొచ్చింది వెంటనే మరో విషయం కూడా గుర్తొచ్చింది రెండు మూడు నెలల క్రితం అతను మారుతితో బాల్‌పెన్ వ్రాత చెరిపే రబ్బరు తెప్పించాడు

మరోసారి స్టేట్‌మెంట్ పరీక్షగా చూసింది.

అవును కాజువల్‌గా చూస్తే అన్ని అంకెలు ఒకలానే వున్నాయి కాని దగ్గరగా చూస్తే అక్కడక్కడా చేతి వ్రాతలో తేడా తెలుస్తోంది

మరి ఆలస్యం చెయ్యకుండా ఫైలు తీసుకుని కేబిన్‌లోకి ప్రవేశించింది లలిత ఒరిజినల్ ఆఫీసు కాపీ మేనేజరు ముందుంచి తన దృఢ సందేహాన్ని వివరించింది మేనేజరు కూడా పరీక్షగా చూశాడు ఆచారిని లోనికి పిలిపించాడు

ఆచారికి ఆనందం వేసింది ఇన్నాళ్లకి తన ఎదుటగా ఆవిడ్ని మేనేజరు చివాట్లు పెట్టి అవమానిస్తాడు తనే పెద్ద తెలివయినదాన్నట్లు పొగరుగా ప్రవర్తిస్తుంది ఈ దెబ్బతో పొగరణుగుతుంది కాలరు సర్దుకుంటూ ఆనందంగా ప్రవేశించాడు వెంటనే కన్పించాయి పరిచివున్న స్టేట్‌మెంట్లు ఉత్సాహం స్థానే భయం చోటుచేసుకుంది అతని మొహాన్నే పరిశీలనగా చూస్తున్నారు మేనేజరు అందులో మారిన రంగులు అతనికి నిజాన్ని చెప్పాయి

సూటిగా విషయానికొచ్చారు మేనేజరు

కిమీకాట్కార్ ఫొటోగ్రాఫర్ భర్త

టార్జాన్ సుందరి కిమీకాట్కార్ చాలా మంది హీరోలతో ప్రేమాయణం సాగించింది అన్న నిందలకి గురి అయింది కాని పాపం చివరికి ఫొటోగ్రాఫర్ శంతను ఘోరీని పెళ్లి చేసుకొని - అందర్నీ పిలిచి విందు భోజనం కూడా పెట్టింది - "శంతను"కి దళసరి గెడ్డం వుంది - అయితేనేం కిమీకాట్కార్‌కి అభ్యంతరం లేదు అన్నది మరో సెక్సు సింబల్ సోనమ్ కూడా సినిమా హీరోల వేటమానేసింది డైరెక్టర్ రాజీవ్‌రాయిని ఆమె వివాహం ఆడబోతున్నట్లు సినీ పత్రికల విలేఖరుల "కూపీ"

ఉర్దూ రచయిత్రికి జ్ఞానపీఠ్ అవార్డు



ప్రముఖ ఉర్దూ రచయిత్రికి ప్రతిష్ఠాకరమైన జ్ఞానపీఠ్ అవార్డు లభించింది. 1989 సంవత్సరానికి ఈ అవార్డు ఖుర్రతుల్- అయిన్- హైదర్‌కు ప్రదానం చేయబడింది.

సాహిత్యంలో విశేష ప్రతిభా పాటవాలు ప్రదర్శించే వారికి ఈ ప్రతిష్ఠాకరమైన అవార్డును బహూకరించటం జరుగుతుంటుంది.

1969-83 మధ్య హైదర్ వ్రాసిన అనేక రచనలను పరిశీలించిన మీదట అవార్డు కమిటీ హైదర్‌ను ఎంపిక చేసింది.

క్లుప్తంగా చెప్పి "ఇది ఆవిడ అనుమానం. మీ సమాధానమేమిటి?"

"అఫెన్స్ ఈజ్ ది బెస్ట్ డిఫెన్స్" అనుకున్నాడు ఆచారి. కోపంగా దబాయించాడు. "సర్! నాకేమీ తెలియదు. ఆవిడకి వర్క్ రాక ఇలాంటి ఎత్తులువేసి తప్పించుకుందామని చూస్తుంది."

లలిత కూడా గట్టిగా మాట్లాడటానికి నిర్ణయించుకుంది. ఎప్పటికప్పుడు పోనిమ్మని వూరుకుంటుంటే రోజు రోజుకీ డేంజరస్‌గా తయారవుతున్నాడు. గట్టిగా బుద్ధి చెప్పకపోతే ఎన్ని సంవత్సరాలీ టెన్షన్ భరించాలి?

"సర్! ఒరిజినల్ ఆఫీసు కాపీ రెండూ కంపేర్ చేసి చూస్తే ఈయన వాదనలో నిజమెంతో తెలుస్తుంది. ఆయన చేతి వ్రాతలా వున్న ఫైల్స్ లెడ్జర్స్, ఓచర్స్ తెప్పించి చూస్తే స్పష్టంగా తెలుస్తుంది. అంతకూ ఒప్పుకోకపోతే చేతివ్రాత నిపుణుల అభిప్రాయం తీసుకోవచ్చు. అసలు నేను ఈ బ్రాంచిలో జాయినయినప్పట్నుంచి నన్ను వేటాడి వేటాడి వేధిస్తున్నాడు సర్. ప్రతి చిన్న విషయానికి మీకు కంప్లైంట్ చెయ్యటం, నేను మీ దగ్గర్నుంచి వార్నింగులు అందుకోవటం నాకు జీవితం అన్‌ప్లెజంట్‌గా అవుతోంది సర్! ఈసారి నిజం తేలవలసిందే!"

లలిత మాటలు మేనేజర్ని సూటిగా తాకాయి. తన తరువాత సెకండ్ ఇన్‌కమాండ్ కదా అనే ఉద్దేశ్యంతో అతని సలహాలని, మాటలని సీరియస్‌గా తీసుకుంటాడు. ఈవిడ విషయంలో ఎంత తెలివి తక్కువగా ప్రవర్తించాడు?

"ఏమంటారు ఆచారీ! ఇది చాలా సీరియస్ విషయం. ఎక్స్‌పర్ట్స్‌ని పిలిపిస్తే ఈ విషయం హెడ్డాఫీసు వరకు వెళ్లాలి. అందులో ఏదైనా రుజువయితే మీ కెరియర్ ఏమవుతుందో తెలుసనుకుంటాను! నా వుద్దేశ్యంలో దీన్నిక్కడే పరిష్కరించుకోవటం మంచిది."

ఆచారి ముఖం వాడిపోయింది. అంతవరకూ వున్న బింకం సడలిపోయింది. "నన్ను క్షమించండి సర్! మరెప్పుడూ ఇలా చెయ్యను!"

"నా కంటే ముందు ఆవిడ్ని క్షమాపణ కోరుకోవటం ఉచితం కదూ!"

"మేడమ్ క్షమించండి" గోడకి చెప్పినట్లు చెప్పి గబుక్కున లేచి వెళ్లిపోయాడు.

"మిస్ లలితా! ఇదొక దురదృష్టకరమైన సంఘటనగా భావించి మర్చిపోవటం మంచిదని నా వుద్దేశ్యం. ఒకచోట కలిసి పనిచేసేటప్పుడు, కోపం, ప్రతీకారం వంటివి మనసులో వుంచుకోవటం మంచిది కాదు. ఏమంటారు?"

"నా కభ్యంతరం లేదు సర్! ఆయన కూడా అలాగే అనుకుంటే?"

"అతని విషయం నేను చూసుకుంటాను అండ్ సారీ ఫ్రమ్ మైసైడ్."

"ఇట్సాల్‌రైట్" చిరునవ్వుతో చెప్పి తేలికయిన మనసుతో సీట్లోకి వెళ్లి కూర్చుంది.

****

ఆరోజు లలిత బాంక్‌కి వచ్చేసరికి అందరూ బాగా సంతోషంగా వున్నారు. "ఏమిటి విశేషం?" తన క్లర్కు జానకిని అడిగింది. "మేనేజరు రెండు నెలలు సెలవుమీద వెళ్తున్నారట, మన కింక ఫ్రీ" ఆనందంగా చెప్పింది జానకి.

మేనేజరు లేకపోతే అందరికీ ఆటవిడుపులాగా వుంటుంది. లేటుగా వచ్చి తొందరగా వెళ్లిపోవచ్చు. హాయిగా కబుర్లు చెప్పుకోవచ్చు. ఆచారిని కాకా పట్టే మాటినీ సినిమాలక్కూడా పోవచ్చు.

వాళ్ల సంతోషం చూసి నవ్వుకుంది లలిత. "అల్ప సంతోషులు" అనుకుంది. అంతలోనే గుర్తొచ్చింది. మేనేజరు శెలవుతో ఆచారి యాక్టింగ్ మేనేజరు. తనని ఎన్ని తిప్పలు పెడతాడో ఏమిటో?

లలిత అనుమానాలు నిజం కాలేదు. ఆచారి ఆమె జోలికి రాలేదు. అసలు ఆమె వునికినే గమనించనట్లు ప్రవర్తించాడు. అదే హాయనుకుంది.

రెండు నెలలు విశేషాలు లేకుండా గడిచిపోయాయి. మేనేజరు వచ్చేశాడు. లలితకి టెన్షన్ దూరమయినట్లన్పించింది. ఎంత లేదనుకున్నా ఒక ఆఫీసులో పనిచేస్తూ ఒకళ్ల ముఖం ఒకళ్లు చూసుకోకుండా జాగ్రత్తపడాలంటే అదో రకమైన టెన్షన్‌గా తయారవుతుంది.

****

"మేడమ్! మిమ్మల్ని మేనేజరు పిలుస్తున్నారు" చాలా రోజుల తరువాత మళ్లీ మారుతి వచ్చి చెప్పాడు లలితకి.

ఆయన ముఖం సీరియస్‌గా వుంది. చేతిలో ఏదో లెటరు వుంది. లలితకు కుర్చీ చూపించాడు. ఆమె కూర్చున్నాక ప్రశ్నించారు. "మిస్ లలితా!! నా లీవ్ పీరియడ్‌లో మీకేమైనా సమస్యలు ఎదురయ్యాయా?"

లలిత ఆశ్చర్యపోయింది. "లేదు సర్!"

"మరి ఎందుకు రిజైన్ చేశారు?"

ఈసారి లలిత ఆశ్చర్యానికి అవధుల్లేకపోయాయి. ఈయనకేమైనా పిచ్చి పట్టిందా? లేక తనకి పట్టిందా? తనేమిటి? రిజైన్ చెయ్యటమేమిటి?

"సర్! మీరనేది నాకేమీ అర్థం కావటం లేదు సర్."

"అర్థం కాకపోవడానికేముంది? ఇది హెడ్డాఫీసు నుంచి మిమ్మల్ని రిలీవ్ చేస్తూ వచ్చిన లెటరు. మీరు జనవరి 11వ తారీఖున "డొమెస్టిక్ ప్రోబ్లెమ్స్ మూలంగా నేను రిజైన్ చేస్తున్నాను. నన్ను వీలైనంత త్వరలో రిలీవ్ చెయ్యండి" అని ఇచ్చిన రాజీనామా లెటరుని సింపథటిక్‌గా కన్సిడర్ చేస్తూ రిలీవ్ చేస్తున్నామని పర్సొనెల్ డిపార్టుమెంటు నుంచి వచ్చింది లెటరు. నా కర్థం కానిదల్లా ఒక్కటే! సమస్యలు నాతో చర్చిం

చితే వాటి పరిష్కారానికి నా శక్తి మేరకు ప్రయత్నించేవాడిని కదా! ఇలాంటి డ్రాస్టిక్ స్టెప్ ఎందుకు తీసుకోవాలి? మేనేజరుండేది కేవలం బిజినెస్ మేనేజ్ చెయ్యడానికే కాదు. స్టాఫ్ ప్రోబ్లెమ్స్ కూడా పరిష్కరించటాన్కి ప్రయత్నించాలి."

లలితకి తల తిరుగుతున్నట్లుంది. ఈయన తన గోలే కాని తను చెప్పేదసలు వింటాడా? డెస్పరేట్‌గా అరిచింది. "సర్ నేను రిజైన్ చెయ్యలేదు సర్."

"వాట్ డు యూ మీన్? నువు రిజైన్ చెయ్యకుండా ఇదంతా ఎలా జరుగుతుంది?"

"నాకేమి తెలియదు సర్! ప్లీజ్ బి లీవ్ మి! నేను రిజైన్ చెయ్యలేదు."

మేనేజరు బుర్ర గోక్కున్నాడు. "ఈ అమ్మాయికి పిచ్చి పట్టింది లాగుందే" అచ్చం లలితలాగే అనుకున్నాడు. లేకపోతే మనసు మార్చుకుని ఈ విధంగా అంటుందా? అసలు ఈ కాలం పిల్లలకి మరీ తొందరపా టెక్కువ. ముందు బుడాబుడా ఆలోచించ కుండా ఏదో ఒకటి చేసెయ్యటం తరువాత పశ్చాత్తాపపడటం. ముందు రిజైన్ చేసేసి ఆ తరువాత మనసు మార్చుకోవడం ఎలా వీలవుతుంది? ఇదేమన్నా చిన్నపిల్లలాటా?"

లలిత పర్సనల్ ఫైలు తెప్పించాడు.

అనూయా...నీ పేరేమి?

అందులో ఆచారి లలిత రిజిగ్నేషన్ ఫార్వర్డ్ చేసిన లెటరుంది. అతడ్ని పిలిపించాడు.

లలిత వంక కోల్డ్‌గా చూస్తూ చెప్పాడతను. "సర్ ఈవిడ స్వయంగా తన రెజిగ్నేషన్ లెటరు నా చేతికిచ్చింది. ఈవిడ స్వవిషయాలు పట్టించుకోవలసిన అవసరం నాకు లేదు. అందుకనే నేను వెంటనే ఫార్వర్డ్ చేశాను."

లలిత మ్రాన్పడిపోయింది. "అతని క్షమాపణని పిచ్చిదానిలా నమ్మింది. దెబ్బతిన్న త్రాచులా తనని కాటు వేయటాన్కి కాచుకున్నాడని తెలుసుకోలేకపోయింది. తెలుసుకుని మాత్రం తనేం చేసి వుండేది? ఇంత నీచానికి ఒడిగడ్తాడా? తనేం చెయ్యాలిప్పుడు?" లలిత తీవ్రంగా ఆలోచించసాగింది. "సర్! నేను వ్రాశానని ఇతనంటున్న ఆ లెటరు చూపించగలరా?"

ఆచారి సమాధానమిచ్చాడు. "ఒక్కటే కాపీ ఇచ్చిందీ సర్! దాన్ని నేను హెడ్డాఫీసుకి నా ఫార్వర్డింగ్‌తోపాటు పంపించేశాను."

లలిత నిర్ణయం తీసుకుంది "సర్! ఇందులో ఏదో ఫౌల్ ప్లే వున్నట్లు నాకు అనుమానంగా వుంది. నేను రిజైన్ చెయ్యలేదంటే మీరు నమ్మటం లేదు. మీ స్థానంలో నేనుంటే నేనూ నమ్మేదాన్ని కానేమో! మీరు శెలవిస్తే నేను ఈ విషయాన్ని సమూలంగా పైకి తీస్తాను సర్! ఆడది కదా! ఏం చెయ్యగలదు అనే వుద్దేశ్యంతో ఎవరో నన్నీ విధంగా సాధిస్తున్నారు. నేను ఢిల్లీ వెళ్లి మన ఛెయిర్మన్ కమ్ మేనేజింగ్ డైరెక్టరుని కలిసి ఇదంతా చెప్పి ఆయన పర్మిషన్ తీసుకుని, నేను వ్రాసి ఈయనికిచ్చానన్న ఆ లెటరు తీసుకుని పోలీసు కంప్లెయింట్ ఇస్తాను. ఆ లెటరు మీద ఎవరు ఫోర్జరీ చేశారో తేటతెల్లమవుతుంది. మీరు పర్మిషనిస్తే నేను స్టేషన్‌కెళ్లి టికెట్ కొనుక్కుంటాను సర్" లలిత లేచి నిలబడింది. ఆమె కళ్లు జంట నక్షత్రాలలా అగ్నిజ్వాలల్ని విరజిమ్ముతున్నాయి. ఆ జ్వాలలు ముఖం అంతా ప్రసరించి అరుణోదయ సూర్యబింబంలా ఎర్రగా కందిపోయింది.

"సరే! వెళ్లిరండి. నానుంచి ఏదైనా సహాయం కావలసివస్తే ఢిల్లీ నుంచి ఫోన్ చెయ్యండి. విష్ యూ ఆల్ ది బెస్ట్."

బయటికి వెళ్ళబోతున్న లలిత ఎడంచేతిని రెండు చేతులతోనూ గట్టిగా పట్టేసుకున్నాడూ ఆచారి. అతను మనిషి ఆపాదమస్తకం వణుకుతున్నాడు. చెమట్లు పట్టేస్తున్నాయి. కళ్లనిండా చావు భయం, మాట్లా



డాలని ప్రయత్నిస్తున్నా నోట్లోంచి మాట బయటికి రావటంలేదు.

లలిత అతని చేతుల్ని పురుగుల్ని విదిలించినట్లు విదిలించింది. "యూ బ్లడీ రోగ్!" లలిత ఆవేశంతో ఒళ్లు మరిచిపోయింది. "ఇది నువ్వే చేశావని నాకు తెలుసు. అయినా సిస్టమేటిక్‌గా ప్రూవ్ చేసి నువ్వు తవ్వుకున్న గోతిలో నిన్ను సమాధి చెయ్యకపోతే నాపేరు లలిత కాదు."

ఆచారి గబుక్కున కుర్చీలోంచి జారిపోయి ఆమె కాళ్లు పట్టుకున్నాడు. ఒక వాక్యానికి మరో వాక్యానికి సంబంధం లేకుండా దాదాపు ఏడుస్తూ ఆమెను ప్రాధేయపడసాగాడు. "మేడమ్ పిల్లలు కలవాణ్ణి. జైలులో పడేస్తారు. నా భార్య వురేసుకుంటుంది. ఈసారికి - ఈసారికి."

లలిత అతని పట్టు వదిలించుకోవటాన్కి ప్రయత్నించసాగింది. అతను వుడుంలా పట్టుకుని వదలట్లేదు. ఆఖరికి మేనేజరు వచ్చి వదిలించాడు. అతనికి ఒక గ్లాసు నీళ్లిచ్చి శాంతపరిచి కుర్చీలో కూర్చోబెట్టారు. లలిత కూడా కూలబడింది. ఆమె కోపం మెల్ల మెల్లగా తగ్గుతోంది. "ఇదేదో సైకిక్ కేసులాగుందే! ఇతని మాట దేవుడెరుగు! ఇప్పుడు తనేం చెయ్యాలి? తన ఉద్యోగం వున్నట్లా వూడినట్లా!"

ఆమె ఆలోచనల్ని చెదరగొడ్తూ మేనేజరన్నాడు.

"ఆచారీ! ఎందుకిలా చేశావు?"

చాలాసేపటి వరకూ అతడు మాట్లాడలేదు. సిగ్గుతో బిక్కచచ్చిపోతూ నెమ్మదిగా చెప్పసాగాడు. "సర్! ఈవిడ బ్యాంక్‌లో జాయినయినప్పట్నుంచి నాకు శాంతిలేకుండా పోయింది. ప్రతి క్షణం ఆమెతో నన్ను పోల్చుకునేవాడ్ని. నేను ఈ బ్యాంక్ జాతీయం

అసూయా...నీపేరేమి?

చెయ్యకముందు రెండు వందల రూపాయల జీతంతో గుమాస్తాగా జాయినయ్యాను. ఆ రెండు వందలకోసం ప్రొద్దున ఆరుగంటల నుంచి రాత్రి పది గంటలవరకు గొడ్డులా కష్టపడేవాడ్ని. ఆదివారం తప్ప మిగతా రోజుల్లో ఎండ ఎలా వుంటుందో చూడలేదు. ఇంత చేసి మేనేజర్నుంచి చివాట్లు, ఛీత్కారాలు. నోరెత్తితే ఎక్కడ వూస్టింగ్ ఆర్డర్లు వస్తాయోనని భయం, పదేళ్లు గాడిద చాకిరి చేసి ఆఫీసరయ్యాను. ఈవిణ్ణి చూడండి. 24 ఏళ్లు నిండకుండానే డైరెక్టు పరీక్షల పుణ్యమా అని ఆఫీసరయ్యింది. జాయినయిన మొదటి రోజునుంచి పాతిక వందల జీతం. రంచనుగా పది గంటలకొచ్చి అయిదు గంటలకి మహారాణిలా వెళ్లిపోతుంది. వీటన్నిటి కితోడు డైరెక్టుగా రిక్రూట్ అయినవాళ్లు ప్రమోటీల కంటే ఎంతో తెలివయిన వాళ్లన్నట్లు అందరూ గొప్పగా మాట్లాడటం. ఇది అన్యాయం, అన్యాయం అని నా మనసు ఘోషించేది సర్. ఆఖరికి ఆ బాధ నన్ను నిలువెల్లా దహించెయ్యసాగింది. అందుకే....."

మేనేజరు తలపంకించాడు. "ఈర్ష్యాద్వేషాలు మనిషిని ఏ స్థితికి దిగజార్చుతాయో! ఇందులో ఆమె పొరపాటేమీలేదు. వుంటే గింటే అది బ్యాంక్ పొరపాటు. నువ్వు చేసింది నీకు, ఆమెకూ కూడా ఎంత ప్రమాదకరమైనదో గుర్తించలేకపోయావు. ఇప్పుడేం చెయ్యాలో నాకర్థం కావట్లేదు. లలితా! మీరేమంటారు?"

లలిత నిస్సహాయంగా తల అడ్డంగా వూపింది.

కొంచెంసేపు ఆలోచించి మెనజరు అన్నాడు. "ఆచారీ! మీరు స్టేట్‌మెంట్, అపాలజీ లెటర్స్ వ్రాసి ఇవ్వండి. నేను వెళ్లి మీకు సాధ్యమయినంత తక్కువ పనిష్మెంటు పడేలా, మీ కేసు ప్రజెంట్ చేస్తాను. అదీ లలితగారి కంగీకారమైతే. ఆవిడ అలా వ్రాసి ఇస్తే!"

మళ్లీ లలిత చేతులు పట్టేసుకున్నాడు. గబుక్కున వదిలించుకుంది.

"ఇది వరకోసారి ఇలాగే సారీ చెప్పాడు కదా సర్! మళ్లీ అదే ప్రవర్తన. ఇంకోసారి కూడా అలాగే చెయ్యడని నమ్మకమేమిటి సార్?"

"ఇతన్నెలాగూ డెఫినిట్‌గా ఏదో ఒక మారుమూల గ్రామానికి ట్రాన్స్‌ఫర్ చేస్తారు. అంతమాత్రం శిక్ష వెయ్యకుండా ఎలాగూ వదలరు. అందుకని మీరు వర్రీ అవాల్సిన పనిలేదు."

"తన కళ్లెదుట వుండడు. తనకెలాగూ హాని చెయ్యలేడు. ఈపాటికి గుణపాఠం నేర్చుకునే ఉంటాడు. నేర్చుకోకపోయినా నష్టపోయేది అతనే! అతని రికార్డులో ఇది చెరపలేని మచ్చగా వుండిపోతుంది. ప్రమోషన్ రావటం అనేది కల్ల. ఇతని ఉద్యోగం ఊడితే ఇతని భార్యాబిడ్డలు శిక్షననుభవించాలి. పోనియ్" ఈవిధంగా ఆలోచించుకుని తల ఊపింది లలిత.

మేనేజరు ఆమె వైపు మెచ్చుకోలుగా చూశాడు. "మానవత్వం కల మనిషిని కలవటం మనసుకి విందు. గాడ్ విల్ బ్లెస్ యూ!"

థాంక్స్ చెప్పి బయటికి వస్తూ అనుకుంది లలిత. "జెలసీ దై నేమ్ ఈజ్ ఉమెన్" అన్న జ్ఞాన శిఖామణి, ఆచారి వంటి పురుష పుంగవుల్ని చూసి ఉండడు. చూసినా జాతి అభిమానంవల్ల ఆవిధంగా శెలవిచ్చి వుంటాడు●